మహిళా సాధికారత జగనన్న లక్ష్యం



టంగుటూరులో ఆసరా చెక్కు ఆవిష్కరిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

టంగుటూరు: మహిళా సాధికారిత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 4వ విడత వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్ శనివారం మాట్లాడారు. నాలుగో విడతలో మండలంలో 1400 గ్రూపులకు రూ. 11,51,93,000 అందిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. మహిళా మార్టులో విక్రయిచే వస్తువులను పరిశీలించి, సీఎం జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం, కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, డీఆర్డీఏ పీడీ వసుంధర, ఏరియా కోఆర్డినేటర్ సనిత, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఏపీఎం హనుమంతురావు, బీసీ నాయకులు బొట్లరామారావు, ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వి.రమణారెడ్డి, కొమ్ము సురేంద్ర, టంగుటూరి రామకృష్ణ, సూదనగుంట వెంకటస్వామి, జిల్లా ప్రచార కమిటీ విభాగం జాయింట్ సెక్రటరీ జిల్లా చంద్ర, భరత్ రెడ్డి, పేరూరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరికి ఖ్యాతి తేవాలి



క్రీడాకారులను అభినందిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే క్రీడా రంగ అభివృద్ధి జరిగిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆడుదాం - ఆంధ్ర క్రీడల్లో ఖోఖో విభాగం పోటీల్లో జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడా కారులను శనివారం కనిగిరిలో అభినందించారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన ఖోఖో క్రీడా కారులు త్వరలో 12న జరిగే రాష్ట్ర స్థాయిలో కూడా విజయకేతనం ఎగురు వేయాలని ఆకాంక్షించారు. ఈమేరకు జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన 11 మంది క్రీడా కారులను, పీడీ, ఖోఖో క్రీడా సంఘ జిల్లా కార్యదర్శి భవనం కాశీ విశ్వనాథరెడ్డిని దద్దాల నారాయణ అభినందించారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, రామన తిరుపతిరెడ్డి, పోలు జయరాంరెడ్డి, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కటికల వెంకట రత్నం , ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

సమన్వయంతో ముందుకు సాగుదాం



మండల నాయకులతో మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

పామూరు: రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్న సీఎం చేసుకునేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. పామూరులోని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి ఇంటికి శనివారం వచ్చిన ఆయన మండల పార్టీ అధ్యక్షుడు హుసేన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులతో సమావేశమయ్యారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల దరిచేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పీడీసీసీబి చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, కోఆప్షన్ నాయబ్‌రసూల్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, కటికాల వెంకటరత్నం, యాటా రాఘవేంద్ర, షేక్.నాయబ్‌రసూల్ ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్ రెడ్డి తదితరుజలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): సీయం జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు సీయం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ముందుకు సాగుదామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. శనివారం రాత్రి ఆయన పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్యతో కలిసి పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న నివాసానికి వెళ్లి మాట్లాడారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

మర్రిపూడి: స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ఆదివారం సాయంత్ర 3 గంటలకు వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు దొద్దాలి మల్లికార్జున శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పొన్నలూరు: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయ ఆవరణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా చెక్కులను డ్వాక్రా మహిళలకుఅందజేయనున్నట్లుఎంపీడీఓకల్పన ఒకప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని తెలిపారు.

మరియమ్మకు మంత్రి సురేష్ నివాళి

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలో బల్లికూర మరియమ్మ దిశదిన కర్మ శనివారం జరగ్గా.. రాష్ట్ర పురపాల శాఖా మంత్రి, కొండపి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. పలువురు నేతలు కొమ్మాలపాటి మధు, బత్తిన మదన మనోహర్, తాటికొండ రామచంద్రరావు, చుండి సురేష్, కసుకుర్తి పున్నారావు, దుంపా అనిల్ కుమార్ రెడ్డి, గడియపూడి హరిబాబు, కొండూరి ప్రశాంత రెడ్డి, కసుకుర్తి భద్రి పాల్గొన్నారు.

నేడు మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయం ప్రారంభం

సింగరాయకొండ (టంగుటూరు): స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని మినీ బైపాస్ రోడ్డులో ఆదివారం సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నూతన క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం జరగనున్నట్లు మంత్రి సురేష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై నాయకులు కోరారు.

కలెక్టర్‌ను కలిసిన గఫార్

కనిగిరి రూరల్: మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను శనివారం ఒంగోలులో కలిశారు. ఈ మేరకు చైర్మన్ గఫార్ విలేకర్లతో మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను, బైపాస్ రోడ్డు నిర్మాణం వేగవంతానికి, భూ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని తదితర సమస్యలను కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు. తొలుత ఎంపీ మాగుంటను మర్యాద పూర్వకంగా కలిసినట్లు చెప్పారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కనిగిరి రూరల్: ఉచిత కుట్టు మిషన్ శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక బ్రదర్స్ స్కూల్ ఆవరణలో శనివారం మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణను చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

టంగుటూరు: ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు మహిళా విభాగంలో టంగుటూరు మండలం ఆలకూరపాడు సచివాలయం జట్టు కెప్టెన్ కావ్య ట్రోఫీ అందుకుంది. ఈ జట్టు ఈ నెల 9 నుంచి 13 వరకు వైజాగ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున ఆడనున్నారని పీడీ వెంకట్రావు తెలిపారు. ప్రాధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

జూదరుల అరెస్ట్

టంగుటూరు: అనంతవరం పంచాయతీ పరిధిలోని పసుకుదురు పొలాల్లో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై ఎస్సై నాగేశ్వరరావు సిబ్బందితో బుధవారం దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను, రెండు కోడి పుంజులు, రూ. 17,200 స్వాధీనం చేసుకున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కనిగిరి రూరల్: జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మండలంలోని దిరిశవంచ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికైయ్యారు. గతేడాది డిసెంబర్‌లో తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థినులు వి.హరికావ్య, అశ్రీతలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ ఎస్ జ్యోతి బాబు తెలిపారు. వీరు ఈనెల 7 నుంచి 11 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనున్నారు.

పాకల జట్టుకు ప్రథమ స్థానం

సింగరాయకొండ (టంగుటూరు): మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఆడుదాం- ఆంధ్ర పోటీల్లో మహిళల కబడ్డీలో జిల్లా ప్రథమ స్థానం సాధించారని హెచ్ఎం డీవీఎస్ ప్రసాద్ తెలిపారు. వీరు మెడల్‌తో పాటు 60 వేల రూపాయల క్యాష్ ప్రైజ్ గెలుచుకున్నారన్నారు. న్నారు. ఈనెల 9 నుంచి 13 వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీ పి. హజరత్తయ్య వివరించారు.